క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నగరి: మండలంలోని ఓజీ కుప్పంలో గురువారం స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చలివేంద్రం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నేత గిరిజ జ్ఞాపకార్థం సుబ్రమణ్యం చలివేంద్రం ఏర్పాటుచేసి పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. నాయకులు మధు, నాగరాజ్, మహేష్, కాశి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది మంది కోడి పందెం రాయుళ్ల అరెస్టు

గంగాధర నెల్లూరు: మండలంలోని పాపిరెడ్డిపల్లి శివారు చెరువులో కోడి పందేలు ఆడుతుండగా దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు సీఐ శంకర్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు తెలిపారు. ఎనిమిది మంది పందెం రాయుళ్లను అరెస్టు చేసినట్టు తెలిపారు. వారి నుంచి రూ.11,220 నగదు, 7 పందెం కోళ్లు, 6 కత్తులు, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

నివాళి



సుబ్బమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీరంగరాజపురం: మండలంలోని ముద్దికుప్పం పంచాయతీకి చెందిన ఎంపీటీసీ సిద్ధయ్య తల్లి సుబ్బమ్మ (67) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం అందుకున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మణి, నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామానికి చేరుకున్నారు. సుబ్బమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గురవారెడ్డి, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, నాయకులు భుపాతిరెడ్డి, జానర్దన్, కుమార్, హరిరెడ్డి, శ్రీనయ్య, ఉమాపతి, కుప్పయ్య, బాబు, ఆనందయ్య, నెలవాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే అందరి లక్ష్యం



సీడీ కండ్రిగలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ లత, నాయకులు

కార్వేటినగరం: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎంపీపీ లత తెలిపారు. ఆమె గురువారం సీడీ కండ్రిగలో సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రతి గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, ప్రజలు పొందిన లబ్ధిని, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అభివృద్ధి పనులు చేశారని వివరించారు. సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని గుర్తు చేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు తెలిపారు. జరిగిన మంచిని గుర్తుపెట్టుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, జిల్లా కోశాధికారి ధనుంజయరెడ్డి, టెలికాం రాష్ట్ర కార్యదర్శి బండి జగదీష్, రాజారాం యాదవ్, లక్ష్మీపతిరెడ్డి, కుప్పారెడ్డి, ముద్దు క్రిష్ణ, మురళీ, పట్టాభిరెడ్డి, చందురాజు, సుబ్రమణ్యం, లోకనాథరెడ్డి, సాయి, వెంకటరత్నం, వెంకటరమణ, ధనశేఖర్ పాల్గొన్నారు.

సూర్యప్రభపై లోకాభిరాముడి చిద్విలాసం

తిరుపతి కల్చరల్: కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామి సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ ఘనంగా చేపట్టారు. తిరుమల పెద్దజీయంగార్ స్వామి, చిన్నజీయంగార్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు అభివాదం చేస్తున్న జ్ఞానేంద్రరెడ్డి, కృపాలక్ష్మి



ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి హారతి పడుతున్న మహిళలు



టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదు

- జగనన్నను మళ్లీ గెలిపించేందుకు జనం సిద్ధం
- కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి, జ్ఞానేంద్రరెడ్డి పిలుపు



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం): పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. ఆయన గురువారం రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారు మహా సముద్రం జ్ఞానేంద్రరెడ్డి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్‌రెడ్డితో కలిసి పెనుమూరులో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమార్తె కృపాలక్ష్మి, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు అది చేస్తా.. ఇది చేస్తా.. అని తప్పుడు హామీలు ఇస్తున్నాడని దుయ్యబట్టారు. అధికారంలో ఉండగా ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికారం కోసం కూటమి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబుకు ఓటమి తప్పదని హెచ్చరించారు. మోస పూరిత మాటలతో ఎన్నికల్లోకి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి వైఎస్సార్ సీపీ కార్యకర్త, అభిమానులు కలిసికట్టుగా పనిచేసి ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించిన గొప్ప నాయకుడు సీఎం జగనన్న మాత్రమేనని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించారని, పేదలకు మెరుగైన వైద్యాన్ని ఇంటి వద్దకే తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధికారం కోసం పగటి వేషగాళ్లలా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడానికి జగనన్న బాటలో నడుస్తున్న కళత్తూరు కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు.



ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి గజమాలతో ఆహ్వానం పలుకుతున్న స్థానికులు

భారీ బైక్ ర్యాలీ

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, విదేశీ వ్యవహారాల సలహాదారు మహా సముద్రం జ్ఞానేంద్రరెడ్డి, మహా సముద్రం దయాసాగర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ రెడ్డెప్ప ముందుగా సత్యమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 300 మందితో బైక్ ర్యాలీ చేపట్టడంతో పెనుమూరులో పండుగ వాతావరణం నెలకొంది.

భారీ గజమాలతో ఘన స్వాగతం

వారు పెనుమూరు నుంచి జెట్టివాని ఒడ్డు, బొంతివంక దళితవాడ, కంబాలచేను దళితవాడ, ఉప్పిలిపల్లి, ఉప్పిలిపల్లి దళితవాడ, ఒంటిండ్లు, కామచిన్నయ్యపల్లి, కొత్త దళితవాడ, గొల్లపల్లి గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించారు. దయాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ రెడ్డెప్పకు ఘన స్వాగతం పలికారు. క్రేన్ సాయంతో భారీ గజమాల వేశారు. దారి పొడవునా వారిపై పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమలతారెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి, పార్టీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, యూత్ అధ్యక్షుడు లోకేష్‌రెడ్డి, ఆనందరెడ్డి, ధనుంజయరెడ్డి, బండి జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 టీడీపీ కుటుంబాలు చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాయకులతో రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: మా కోసం పని చేస్తున్నారు.. మీ వెంటే ఉంటాం అని వడమాలపేట మండలం ఎస్బీఆర్ పురం గ్రామం, ఎస్టీ కాలనీ వాసులు తెలిపారు. ఎస్బీఆర్‌పురం ఎస్టీ కాలనీకి చెందిన వెంకటేశు, బాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు చంద్ర, శ్రీనివాసులు, శివ, సురేష్‌తోపాటు 40 కుటుంబాల వారు గురువారం వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎస్బీఆర్‌పురానికి చెందిన వెంకటేష్‌కు రూ.25 వేల సాయం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన గణేష్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. గడ్డివామి కాలిపోయిన బాధిత కుటుంబానికి రూ.25 వేలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదలకు సాయం చేస్తామని పేర్కొన్నారు.

బైక్ బోల్తాపడి యువకుడి మృతి



మృతుడు ఆర్.జగదీష్

సత్యవేడు: మండలంలోని రాచపాళెం మలుపు వద్ద గురువారం సాయంత్రం బైక్ బోల్తాపడి యువకుడు మృతిచెందాడు. శ్రీసిటీ ఎస్ఐ కథనం మేరకు.. పుత్తూరు ఎన్‌జీఓ కాలనీ, బాపూజీ స్ట్రీట్‌కు చెందిన ఆర్.జగదీష్(23) పొందూరు సమీపంలోని ఏజీ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నాడు. ఫోన్ మరమ్మతులు చేసుకునేందుకు గురువారం మధ్యాహ్నం సత్యవేడు వెళ్లాడు. తిరిగి సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాచపాళెం మలుపు వద్ద అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు సత్యవేడు సీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్ చంద్రన్ పరీక్షిస్తుండగానే అతను మృతిచెందాడు. ఎస్ఐ శ్రీకాంత్‌కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా జగదీష్ భార్య చందన 9 నెలల గర్భిణి. ఆమెకు ఆదివారం సీమంతం జరగనుంది. ఇంతలో ఈ ప్రమాదం జరిగిందని స్నేహితులు, తోటి కార్మికులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

దాన ధర్మాలకు ప్రతీక రంజాన్



కార్వేటినగరం మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నగరి: మీరాసాహెబ్ పాళెంలో మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కార్వేటినగరం: రంజాన్ పండుగను దాన ధర్మాలకు ప్రతీక అని పలువురు తెలిపారు. మండల కేంద్రమైన కార్వేటినగరంలో ముస్లింలు గురువారం రంజాన్‌ను పండుగను ఘనంగా జరుపుకున్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు దాన ధర్మాలు చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నింద్రలో..

నింద్ర: మండల కేంద్రమైన నింద్రలో గురువారం పవిత్ర ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా మైదానాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. పేదలకు దానం చేశారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు అల్లా సందేశాన్ని వినిపించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో పేదలకు దానం చేయాలని సూచించారు. పాదిరి గ్రామంలోనూ ముస్లింలు రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలోని ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేపేరి గ్రామంలోని మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు అల్లా సందేశాన్ని వినిపించారు. పేదలను ఆదుకోవాలని సూచించారు. తమ సంపాదనలో కొంత దానం చేయాలని పిలుపునిచ్చారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: త్యాగానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాచపాల్యం మసీదు కమిటీ పెద్దలు తెలిపారు. మండలంలోని ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్ద ఖైరుల్లా మాట్లాడుతూ త్యాగం, సహనం, పరోపకారం, దైవంపై అచంచల విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం చిన్నారులు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వింజం పంచాయతీలోని ఆవులాపూర్, వీరక నెల్లూరు గ్రామాల్లో మత పెద్దలు అల్లా సందేశాన్ని వినిపించారు. ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చెసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నగరిలో..

నగరి: నగరిలోని ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గా మైదానాలకు చేరుకున్నారు. అక్కడ ప్రార్థనలు చేశారు. మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. అల్లా సందేశాన్ని వినిపించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయాలని సూచించారు. జామియా, మక్కా మసీదు, మీరాసాహెబ్ పాళెం, వేలావడి మసీదుల్లోను ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు ఆవరణలో రద్దీ ఏర్పడంతో పోలీసులు వాహనాల రాకపోకలను దారి మళ్లించారు. మధ్యాహ్నం తమ నివాసాల సమీపం ఉన్నవారికి విందు భోజనం పెట్టారు.



నగరి: చిన్నారుల ఆలింగం



పాలసముద్రం: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు





నగరిలో దర్గాకు ర్యాలీగా వెళుతున్న ముస్లింలు, పాలసముద్రం: రాచపాల్యంలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు





వెదురుకుప్పం: వేపేరిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, గంగాధరనెల్లూరు: ఆవులాపూర్‌లో ముస్లింల ప్రార్థనలు

వైఎస్సార్‌సీపీతో జనరంజక పాలన



సూరికాపురంలో కరపత్రం పంపిణీ చేస్తున్న మంత్రి ఆర్కే రోజా

విజయపురం: జగనన్నతోనే జనరంజక పాలన సాధ్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా తెలిపారు. ఆమె గురువారం క్షూరికాపురం పంచాయతీలో ప్రచారం చేశారు. ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటపై నిలబడడం జగనన్న నైజమని, మాయ మాటలు చెప్పి మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగనన్న అమలుచేశారని వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఇందుకు ప్రతి ఇంటి వద్దా ప్రజలు చూపించే ఆప్యాయత, ఆదరణలే నిదర్శనమన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలను చంద్రబాబు ఇస్తున్నారని విమర్శించారు. చంద్ర మండలానికి ఉచిత పాసులు కూడా ఇస్తానని చెబుతారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, కన్వీనర్ గోపీనాథ్, ఆర్‌బీకే గుణశేఖర్, మండల సచివాలయ బూత్ కన్వీనర్ రాజ్‌గోపాల్, కో ఆప్షన్ మెంబర్ రాజేంద్రన్, కుమార్‌రెడ్డి, నార్పరాజు, హరినాయుడు, భాస్కర్‌రెడ్డి, చంద్రయ్య, సుధాకర్‌రాజు, ధనుంజయులురెడ్డి, ప్రసన్న, రాజాదాస్, గోవిందరాజులు, కుమార్, జిల్‌దాస్, నాగరాజు, సుధా, గోపి, తదితరులు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న మంత్రి ఆర్కే రోజా

సంక్షేమ పాలనకు అండగా ఉండండి



ప్రచార కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్కే సెల్వమణి

నగరి: సంక్షేమ పాలనకు గుర్తు 'ఫ్యాన్' అని మంత్రి రోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి తెలిపారు. ఆయన గురువారం నగరి మున్సిపాలిటీ పరిధిలోని కేవీపీ ఆర్ పేటలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ పరిపాలనలో సీఎం జగన్, మంత్రి రోజా చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. కేవీపీఆర్ పేటలో గత పాలకులు వదిలేసిన రోడ్లను, కల్వర్టులను తాము నిర్మించామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో మంత్రి ఆర్కేరోజా అందించిన సేవలను గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఎమ్మెల్యే అయితే ప్రజలకు మరింతగా సేవలు చేస్తారని పేర్కొన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి సువర్ణ పాలనను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు గంగాధరం, మురుగ, బీడీభాస్కర్, బాబు, ఎల్లప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

నగరి: నగరి– పుత్తూరు రోడ్డులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరి పట్టణం పద్మావతినగర్‌కు చెందిన మాణిక్యం (47) మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి గురువారం ఆ గ్రామానికి చేరుకున్నారు. మాణిక్యం మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ ఇంద్రయ్య, పార్టీ నాయకులు వీరయ్య, రాజేష్, సాయి, అయ్యప్ప ఉన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం



నింద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

నింద్ర: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ యవజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్ తెలిపారు. ఆయన గురువారం నింద్ర, కాపువీధి, మిట్టకండ్రిగ, ఎస్టీకాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఆయన మట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసినా ముఖ్యమంత్రి జగనన్న ప్రజాసంక్షేమాన్ని విస్మరించలేదన్నారు. పేదలు ఇబ్బంది పడకుండా వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. అంతేగాక అనేక పరిశ్రమలను తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలవాలంటే జగనన్నతోనే సాధ్యమని వివరించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని తెలిపారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేయడానికి జనసేన, బీజేపీతో కూటమి కట్టి వస్తున్నారని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మీకు జరిగిన మంచిని గుర్తుంచుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రోజా, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, మాజీ ఎంపీపీ మలరమ్మ, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, జిల్లా కార్యదర్శి మేరి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, ఆర్బీకే చైర్మన్ వీరయ్య, కోఆప్షన్ సభ్యుడు అనీల్, ఎంపీటీసీ విజేష్, సర్పంచ్ బాబురెడ్డి, మాజీ సర్పంచ్ రేవతి, ధర్మారెడ్డి, శివయ్య, సంపత్, మోతీలాల్, చార్లీ, శివలింగారెడ్డి, జలంధర్ రాజు, రామచంద్రారెడ్డి, సెల్వం, సుబ్రమణ్యయాదవ్, మురళి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటేనే జగనన్నకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి, మధుసూదనరెడ్డి

పుత్తూరు: మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే జగనన్నను మరోసారి ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఆయన గురువారం పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డు, రూరల్ మండలం గోపాలకృష్ణాపురంలో ప్రచారం చేశారు. పార్టీ నగరి నియోజకవర్గ పరిశీలకులు మధుసూదనరెడ్డితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సీఎం జగనన్న నేతృత్వంలో మంత్రి ఆర్కే రోజా అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సీఎం అయిన తర్వాత మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలు అందజేసి ఆదుకున్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గతంలో మూడుసార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు స్కాముల పేరిట ప్రజాధనాన్ని దోచుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన జగనన్న రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఏనాడు కుంటిసాకులు చెప్పకుండా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారని తెలిపారు. ఇదే చంద్రబాబుకు, జగనన్నకు ఉన్న తేడా అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి స్కాముల బాబును రాష్ట్రం నుంచి తరిమికొట్టి, సంక్షేమం, అభివృద్ధి కోసం పరితపిస్తున్న జగనన్నను నిండు మనస్సుతో ఆదరించాలని కోరారు. మీ ఆడపడుచు అయిన రోజాను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.